

కుంభమేళాలో ఎమ్మెల్యే పుణ్యస్నానాలు

ఆదిలాబాద్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ దంపతులు మంగళవారం పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా సాధువుల నుంచి ఆశీర్వాదాలు పొందారు. మహా కుంభమేళా ప్రపంచంలోనే అద్భుతమైన, ఆధ్యాత్మికమైన, అపురూపమైన దృశ్యమని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. అంతేకాకుండా త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

మందుబాబులకు.. ధరల షాక్!



- బీర్ల ధరను పెంచుతూ ప్రభుత్వ నిర్ణయం
- జిల్లా నుంచి సర్కారుకు రూ.4 కోట్ల అదనపు ఆదాయం
- మద్యం ప్రియులకు మరింత భారంగా మారిన ధరలు
- పెరిగిన ధరలతో వేసవి సేల్స్‌పై ప్రభావం
- జనవరి నెలలో జిల్లాలో 1,10,454 బీర్ కేసుల అమ్మకాలు

ఆదిలాబాద్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): వేసవి ప్రారంభంతో ఇప్పుడిప్పుడే బీర్ల సేల్స్ ఊపందుకుంటున్నాయి. తాజాగా అన్ని రకాల బీర్ల ధరలను 15 శాతం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మందుబాబులు వామ్మో చిల్డ్ బీర్ అంటూ బేజారవుతున్నారు. దీంతో నైంటి పెగ్గుతోనే సరిపెట్టుకునే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. సాధారణంగా వేసవిలో ఎండ తాపానికి దాహం తీర్చుకునేందుకు చల్లని బీర్లను తాగేందుకే మద్యం ప్రియులు ఎక్కువ ఆసక్తి చూపుతారు. దీంతో లిక్కర్ సేల్స్ పడిపోయి బీర్ల అమ్మకాలు జోరందుకుంటాయి. కానీ ప్రభుత్వ నిర్ణయంతో బీర్ల సేల్స్‌పై ప్రభావం పడే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆదిలాబాద్ ఐఎంఎల్ డిపో పరిధిలో ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, భైంసా, ఇచ్చోడ, ఉట్నూర్ సర్కిల్‌ల పరిధిలో 139 మద్యం దుకాణాలు, రెస్టారెంట్ బార్లు ఉన్నాయి. ఈ షాపులకు ఆదిలాబాద్ ఐఎంఎల్ డిపో నుంచే నిత్యం మద్యాన్ని సరఫరా చేస్తారు. 2023 మేలో ఒక్కో బీరు బాటిల్‌పై రూ.10 పెంచిన ప్రభుత్వం 2024లో తగ్గించింది. మళ్లీ ఏడాది గడవక ముందే ఒక్కో బీరు బాటిల్‌పై రూ.20 నుంచి రూ.30 వరకు ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో మందుబాబులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ధరల పెంపుతో వేసవిలో చిల్డ్ బీరు జోలికి వెళ్లక పోవడమే మంచిదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇక చిల్డ్ బీరుదే జోరు..

వేసవి ప్రారంభంకావడంతో చిల్డ్ బీర్లదే జోరు కనిపిస్తోంది. రాబోయే మార్చి, ఏప్రిల్, మే నెలలలో బీర్ల అమ్మకాలు మరింతగా ఊపందుకుంటాయని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గడిచిన జనవరిలో ఆదిలాబాద్ ఐఎంఎల్ డిపో పరిధిలో 1,10,454 బీర్ కేసులు అమ్ముడు పోయినట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. అంటే ఈ లెక్కన 13లక్షల 25వేల 448 బీర్లను తాగేసినట్లు అధికారులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో ఈ లెక్క రెండింతలయ్యే అవకాశం ఉందంటున్నారు. ఇన్నాళ్లు లిక్కర్‌తో కిక్కును సరిపెట్టుకున్న వారంతా ఇప్పుడు బీర్ల వైపు మొగ్గుచూపడంతో అమ్మకాలు భారీగా పెరగనున్నాయి. కానీ ధరల పెంపుతో ఈసారి బీర్ల అమ్మకాలు ఎలా ఉంటాయోనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా వేసవి పూర్తయ్యేంత వరకు తగ్గేదే లేదంటూ మందుబాబులు చల్లని బీరుతో చిల్ అయ్యేందుకే ఆసక్తి చూపుతున్నారు.

భారీగా పెరిగిన ధరలు

మునుపెన్నడు లేని విధంగా బీర్ బాటిళ్ల ధరలను భారీగా పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో మందుబాబులపై అదనపు భారం పడనుంది. గడిచిన జనవరిలో ఆదిలాబాద్ ఐఎంఎల్ డిపో పరిధిలో 1,10,454 బీర్ కేసులు అమ్ముడు పోయినట్లు అధికారుల లెక్కల ప్రకారం తెలుస్తుంది. ఈ లెక్కన ఒక్కో బీరు బాటిల్‌పై రూ.20 పెరిగితే ఒక బీర్ కేసుపై రూ.240 పెరు గుతుంది. దీంతో సుమారుగా రూ.2కోట్ల 65లక్షల 8960 అదనంగా ఆదాయం వస్తుంది. అలాగే ఒక్కో బీరు బాటిల్‌పై రూ.30 పెరిగితే ఒక బీర్ కేసుపై రూ.360 పెరుగుతుంది. దీంతో రూ.3కోట్ల 97లక్షల 63వేల 440 ఆదాయం అదనంగా సమకూరుతుంది. ఇలా ఒక్కో నెలకు ఆదిలాబాద్ ఐఎంఎల్ డిపో పరిధిలోనే రూ.2కోట్ల 50 లక్షల నుంచి రూ.4కోట్ల వరకు అదనంగా ఆదాయం వస్తుంది. ఉమ్మడి జిల్లాలోని ఏడు సర్కిళ్ల పరిధిలోని మందుబాబులపై నెలకు సుమారుగా రూ.4కోట్ల వరకు అదనపుభారం పడే అవకాశ ఉంది.

అక్రమ సరఫరాకు అవకాశం?

బీర్ బాటిళ్ల ధరలను పెంచడంతో సేల్స్‌పై ప్రభావం ఉంటుందని లిక్కర్ వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. దీంతో లిక్కర్ సేల్స్ పెరగడంతో పాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర మద్యం వైపు మందుబాబులు మొగ్గుచూపే అవకాశం ఉందంటున్నారు. ఒక వ్యక్తి రోజుకు ఒక బీర్ బాటిల్‌ను తాగితే నెలకు రూ.600 నుంచి రూ.900 వరకు అదనంగా భారం పడే అవకాశం ఉంది. ధరల పెరుగుదలతో కష్టమైనా లిక్కర్‌తోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే సరిహద్దుల్లో ఉన్న మహారాష్ట్రలో బీర్ల ధరలను పెంచక పోవడం తక్కువగా ఉండడంతో మద్యం అక్రమ సరఫరాకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం

(తరువాయి 6వ పేజీలో...)



రికార్డులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న మార్కెటింగ్ అడిషనల్ డైరెక్టర్

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి : రవికుమార్

ఆదిలాబాద్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు మద్దతు ధర అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వసతులు, పంటల వివరాలను తెలుసుకుంటోందని రాష్ట్ర మార్కెటింగ్ అడిషనల్ డైరెక్టర్ పి.రవికుమార్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. ఇక్కడ కల్పిస్తున్న వసతులు, పంటల కొనుగోళ్లు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ అడిషనల్ డైరెక్టర్ పి.రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు కనీస మద్దతు ధర కల్పించడానికి ప్రభుత్వం మార్కెట్ యార్డులను సందర్శించి స్థితిగతులను తెలుసుకోవాలని సూచించిందన్నారు. అందులో భాగంగానే ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి వివరాలను సేకరించామని నివేదికను ప్రభుత్వానికి అందిస్తామన్నారు. అదేవిధంగా మార్క్‌ఫెడ్ ద్వారా ఐదు కేంద్రాలను ఏర్పాటు చేసి కందులను కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులు మార్కెట్ యార్డుల్లోనే తమ పంటలను విక్రయించాలని కోరారు. ఆయనతో పాటు జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి మధుకర్, శ్రీకాంత్‌రెడ్డి తదతరులున్నారు.

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు : ట్రాఫిక్ ఎస్సై

ఆదిలాబాద్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపిన, మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై దేవేందర్ అన్నారు. మంగళవారం జిల్లకేంద్రంలోని కలెక్టర్ చౌరస్తాలో నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేస్తూ పత్రాలను చూశారు. నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలను సీజ్ చేసి ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ పట్టణంలో నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలు తిరుగుతున్నాయన్నారు. అలాగే మైనర్లు కూడా వాహనాలు నడుపుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 30 నుంచి 40 వాహనాలను పట్టుకున్నామన్నారు. నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ట్రాఫిక్ ఎస్సై దేవేందర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

రేషన్‌కార్డు దరఖాస్తుల ఎంట్రీ

బోథ్, ఫిబ్రవరి11(ఆంధ్రజ్యోతి):మండలంలో నూతన రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను రెవెన్యూ సిబ్బంది కంప్యూటర్లలో ఎంట్రీ చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రభుత్వం ఎంట్రీ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశాలు రావడంతో రెవెన్యూ సిబ్బంది కంప్యూటరీకరణ పనుల్లో నిమగ్నమయ్యారు. మొత్తం 2397 దరఖాస్తులు రాగా, 339మంది రేషన్‌కార్డులలో మార్పులు చేర్పుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. పనులు సకాలంలో పూర్తి చేస్తామని తహసీల్దార్ సుభాష్‌చంద్ర పేర్కొన్నారు.



అవగాహన కల్పిస్తున్న జిల్లా మిషన్ కోఆర్డినేటర్

లింగ నిర్ధారణ పరీక్షలు నిషేధం

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలను ప్రభుత్వం నిషేధించిందని జిల్లా మిషన్ కోఆర్డినేటర్ యశోద అన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పిట్టబొంగరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై అవగాహన కల్పించారు. మండలంలోని ధన్నోర(బి) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బాలికల ఆరోగ్యం, పోషణ, బాల్య వివాహలు, సామాజిక భద్రత, బాలికల చదువు, అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇందులో సఖి కేంద్రం సిబ్బంది లావణ్య, డీఎచ్ఈడబ్ల్యూ కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

వేసవి రాకముందే నీటి సమస్య!

నార్నూర్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): గాదిగూడ మండలంలోని అర్జుని గ్రామంలో వేసవి రాకముందే నీటి సమస్య మొదలైంది. నీటి సమస్య పరిష్కారం కోసం అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామస్థులు, స్థానిక యూత్ సభ్యులు కలిసి వాగు సమీపంలో నామమాత్రంగా తాగునీటి కోసం బావిని తవ్వడం జరిగిందని గ్రామ పటేల్ కుమ్రం రావుజీ పేర్కొన్నారు. స్థానికులకు నీటి సమస్య అధికంగా ఉందని, ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు. ఇందులో కుమ్రం గోసాయి, ఉప సర్పంచ్ ఆత్రం బీర్షావ్, యూత్ అధ్యక్షులు విలాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.



జేసీబీ సహాయంతో బావిని తవ్వుతున్న గ్రామస్థులు



తీజ్ నృత్యాలు చేస్తున్న యువతులు



గుస్సాడి నృత్యం చేస్తున్న ఆదివాసీలు



చిన్నారుల నృత్యాలు

గుస్సాడీ నృత్యం అభినందనీయం

- ఆదివాసీ గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలి : కలెక్టర్ రాజర్షిషా
- ఇంద్రవెల్లిలో జిల్లాస్థాయి విద్యార్థుల సాంస్కృతిక సమ్మేళనం

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ గిరిజన సంస్కృతిని సంప్రదాయాలను నేటి తరం విద్యార్థులు, యువత కాపాడుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఆదివాసీ గిరిజన విద్యార్థులు సంస్కృతిక సమ్మేళనం నిర్వహించారు. ముందుగా పాఠశాల విద్యార్థులు జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు స్వాగతం పలికారు. ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ డీఈవో ప్రణీతతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఆదివాసీ విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన వారి వారి సాంస్కృతి, సంప్రదాయాలతో కూడిన ఆదివాసీ బంజారా నృత్యాలను తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి గుస్సాడీ టోపీ ధరించి కలెక్టర్ రాజర్షిషా, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ నృత్యాలు చేస్తూ అందరిని అబ్బుర పరిచారు. అనంతరం పాఠశాల కల్చరల్ మీట్ వర్క్‌షాప్‌లో విద్యార్థులు ప్రదర్శించిన పెయింటింగ్‌లను పరిశీలించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. తదనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పెయింటింగ్, గుస్సాడి ప్రదర్శన ప్రకృతితో మమేకమై ఉన్నాయని, ఆధునిక యుగంలో యువత సాంకేతిక ఉపకరణాల వైపు మొగ్గుచూపుతున్నారని, ఇది సరైనది కాదని, టెక్నాలజీతో పాటు చదువుతోపాటు సంస్కృతీ సంప్రదాయలను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాథోడ్ మానుకుమార్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మనీషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్‌రావ్, తదితరులు పాల్గొన్నారు.



గుస్సాడీ టోపీ ధరించి నృత్యం చేస్తున్న కలెక్టర్



హిరాసుక జయంతి కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

హిరాసుక జయంతిని జయప్రదం చేయాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

ఉట్నూర్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): ఈనెల 14న ఉట్నూర్ మండలంలోని ఎక్స్‌రోడ్డులో ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే హిరాసుక జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం స్థానిక ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆదివాసీ ప్రధాన్ సంఘ సభ్యులతో కలిసి జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతీ, సంప్రదాయాలను భావితరాలకు అందించిన మహనీయుడు హిరాసుక అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎక్స్‌రోడ్డులో జరిగే హిరాసుక జయంతి వేడుకలకు ఆదివాసీలంతా పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సంఘం అధ్యక్షుడు కనక సంతోష్, గౌరవ అధ్యక్షుడు మడావిదత్తు, ప్రధాన కార్యదర్శి సోయం రాందాస్, సలహదారుడు గేడం నీరంజన్, డీసీసీబీ డైరెక్టర్ సామ ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ-2024 అభ్యర్థులతో సచివాలయాన్ని ముట్టడిస్తాం

- తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

ఆదిలాబాద్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): 2024 డీఈవో, ఉపాధ్యాయ నియామకాల్లో ఫేక్ సర్టిఫికెట్స్‌తో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను వెంటనే తొలగించాలని, లేదంటే డీఎస్సీ-2024 అభ్యర్థులతో సచివాలయాన్ని ముట్టడిస్తామని తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంబ్లే ప్రజ్ఞశీల్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో రీ వెరిఫికేషన్ కలెక్టర్ ఆధ్వర్యంలో జరగాలని, నకిలీ బోనాఫైడ్ ఇచ్చిన ప్రైవేట్ పాఠశాల ఉట్నూర్ సన్‌షైన్ స్కూల్ ప్రిన్సిపల్ షబీర్‌పై క్రిమినల్, చీటింగ్ కేసులు నమోదు చేసి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు. సర్టిఫికెట్స్ పరిశీలనలో ఆలసత్వం వహించిన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎన్‌సీఆర్‌టీ గుర్తింపు లేని కళాశాల ధ్రువపత్రాలతో ఉద్యోగాలు పొందిన పీఈటీ, పీడీలను తొలగించాలన్నారు. నకిలీ సర్టిఫికెట్స్‌లతో ఉద్యోగాలు పొందినట్లు ప్రభుత్వ ఇంటలిజెన్స్ విభాగం గుర్తించడం జరిగిందన్నారు. సమావేశంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిడాం జంగుదేవ్ పటేల్, టీఎస్ఎస్‌వో జిల్లా అధ్యక్షుడు జాడి వెంకటేష్ నేత, ఆదివాసీ విద్యార్థి సంఘం ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంగం దీపక్ కుమార్, నాయకులు ఆత్రం ఉపేంద్ర, కోటేష్, తుకారాం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంబ్లే ప్రజ్ఞశీల్



కబడ్డీ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

కొనసాగుతున్న షాంపూర్ జాతర

● పూజలు అందుకుంటున్న బుడుందేవ్

ఉట్నూర్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని షాంపూర్‌లో వెలసిన మేస్రం గిరిజనుల దైవం బుడుందేవ్ జాతర కొనసాగుతుంది. మంగళవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా ఆలయంకు చేరుకుని నందీశ్వరుడికి పూజలు నిర్వహించారు. అనంతరం జాతరలో వెలసిన దుకాణాల వద్ద మహిళలు తమకు కావాల్సిన అలంకరణ వస్తువులను కొనుగోలు చేసుకున్నారు. రంగుల రట్నాల వద్ద భక్తులు గుంపులు గుంపులుగా చేరుకుని తమ పిల్లలను ఎక్కించి ఆనందోత్సవాలు పంచుకున్నారు.

● జాతర కమిటీ ఆధ్వర్యంలో క్రీడలు

బుడుందేవ్ జాతరలో కమిటీ చైర్మన్ మేస్రం నాగోరావ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు కబడ్డీ వాలీబాల్ పోటీలలో పాల్గొన్నారు. 60కి పైగా టీంలు క్రీడా పోటీల్లో పాల్గొంటున్నాయని చైర్మన్ వివరించారు. కబడ్డీ వాలీబాల్ పోటీలను జాతరకు వచ్చిన ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

నేడు సేవాలాల్ జయంతి ఉత్సవ ఏర్పాట్లపై సమావేశం

ఉట్నూర్, ఫిబ్రవరి11 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సేవాలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం ఉత్సవ కమిటీ సభ్యులకు, సమన్వయ కర్తలకు, గౌరవ సలహాదారులకు, కవి కళాకారులకు, పేరు పేరునా అందరికి సేవాలాల్ జయంతి ఉత్సవం ఏర్పాట్లు గురించి సూచన సలహాల కోసం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ కన్వీనర్ భీమరావు రాథోడ్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3గంటలకు సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీరాథోడ్ భీంరావు ఆధ్వర్యంలో యాదవ సంఘం భవన్, జీసీసీ కార్యాలయం దగ్గర నిర్వహించడం జరుగుతుందన్నారు.

పౌరా దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నేరడిగొండ/బోథ్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం మహారాష్ట్రలో ప్రసిద్ధిగాంచిన లంబాడాల దైవం పౌరా దేవి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఆలయ పనులను పరిశీలించారు. ఆయనతో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల్‌గౌడ్, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, జాదవ్ భీంరావు నాయక్, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.



ఎంపల్లిలో అవగాహన కల్పిస్తున్న డీఎస్ఎంవో

కుష్ఠుపై ప్రజలు అపోహలు వీడాలి

● డీఎస్ఎంవో వైద్యుడు సాగర్

నార్నూర్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): ప్రజలు కుష్టు వ్యాధిపైన అపోహలను పెట్టుకోవద్దని, వాటి విడాలని డీఎస్ఎంవో వైద్యులు సాగర్ అన్నారు. మండలంలోని ఎంపల్లి గ్రామంలో స్పర్ష్ లెప్రసీ అవగాహన క్యాంపెన్‌లో భాగంగా కార్యక్రమాన్ని నార్నూర్ పీహెచ్‌సీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ శరీరంపై పాలిపోయిన రాగి రంగుల గల మొద్దుబారిన మచ్చలు కాళ్లు చేతులు తిమ్మిరి రావడం ఇవి కుష్టు వ్యాధి లక్షణాలు అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కుష్టు వ్యాధికి అన్ని రకాల చికిత్సలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని సూచించారు. అనుమానిత వ్యక్తుల దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని సంప్రదించేలా వారికి సలహాలు ఇవ్వాలని కోరారు. అనంతరం గ్రామస్తులతో వ్యాధిపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నార్నూర్ వైద్యులు డాక్టర్ రాంబాబు, వామన్ రావు, చవాన్ చరణ్ దాస్, రమేష్, నిజాముద్దీన్, అధికారులు పాల్గొన్నారు.

రైతులు, కార్మికులను కేంద్రం పట్టించుకోవడం లేదు : ఏఐటీయూసీ

ఆదిలాబాద్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు చట్టాలను తీసుకొచ్చి వారికి అన్యాయం చేస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ అన్నారు. మంగళవారం సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. దీనికి ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు హాజరు కాగా సంఘ బలోపేతం, మండల, జిల్లా, రాష్ట్ర మహాసభలపై చర్చించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ మాట్లాడుతూ దేశంలోని 140 కోట్ల జనాభాలో 80శాతం ఉన్న రైతులు, కార్మికులను కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. వారికి వ్యతిరేకంగా కోడ్లు, చట్టాలను తీసుకువస్తుందన్నారు. కార్మిక చట్టాలు రద్దు చేసి తీసుకువచ్చిన నాలుగు కోడ్లు, నల్ల చట్టాలను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఆందోళనలు చేసిన పార్లమెంట్‌లో ప్రస్తావించలేదన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై ఉద్యమించేందుకు ఏఐటీయూసీ నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇందులో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవర్ధన్, సిర్ర దేవేందర్, సహాయ కార్యదర్శి కాంతరావు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగులరాజు, తదితరులు పాల్గొన్నారు.

జమాతే ఏ ఉల్మా హింద్ సమావేశానికి హాజరైన కంది

ఆదిలాబాద్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బొక్కలగూడలోని జమాతే ఏ ఉల్మా హింద్ సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లి ఇన్‌చార్జీకంది శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరయ్యారు. సంస్థ బాధ్యులు అబ్దుల్‌ఘని, అబుబకర్, హాఫీజ్, మన్సూర్,హాఫీజ్ అహ్మద్‌కంది శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఇందులో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిదుద్దీన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జహీర్‌రంజాని, ఖిజర్‌పాషాలను అభినందించారు.

సెకండ్ బెటాలియన్‌లో వైద్య శిబిరం

ఆదిలాబాద్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్ గూడ వద్ద గల టీజీఎస్పీ సెకండ్ బెటాలియన్‌లో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని కమాండెంట్ నితిక పంత్, డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బెటాలియన్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. డయాబెటిస్, రక్త పరీక్షలు, ఎక్స్-రే తదితర పరీక్షలు నిర్వహించి టీ హబ్‌కు పంపారు. కార్యక్రమంలో డీటీసీవో సుమలత, ఎస్సీడీ అధికారి శ్రీధర్ పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న గ్రామస్థులు



సమ్మేళనంలో పాల్గొన్న పాత తోయిగూడ గ్రామస్థులు

అలరించిన ఆత్మీయ సమ్మేళనం

● సాత్నాల ప్రాజెక్టు ఏర్పాటులో కనుమరుగైన తోయిగూడ గ్రామం ● 40 ఏళ్ల తర్వాత కలుసుకుని కష్టసుఖాలు పంచుకున్న గ్రామస్థులు

జైనథ్ రూరల్, ఫిబ్రవరి11 (ఆంధ్రజ్యోతి): జైనథ్ ఉమ్మడి మండలంలోని తోయిగూడ గ్రామం గత 40ఏళ్ల క్రితం సాత్నాల ప్రాజెక్టు ఏర్పాటులో భాగంగా పూర్తిగా గ్రామం కనుమరుగు అయ్యింది. ఇందులో పాత తోయిగూడతో పాటు మిగితా 37 గ్రామాలు సాత్నాల ప్రాజెక్టు ఏర్పాటులో భూములు ఇళ్లు సర్వస్వం కోల్పోయారు. ఇందులో ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఫిబ్రవరిలో భాగంగా మంగళవారం పాతతోయిగూడ గ్రామస్థులు 40 ఏళ్ల తర్వాత ఒకరికి ఒకరు కలుసుకొని తమ కష్టసుఖాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పాతతోయిగూడ గ్రామంలో ఉన్న గ్రామ దేవతలు అయిన పోచమ్మ, హనుమాన్ విగ్రహం, సావరిబంగ్లాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు బతుకమ్మ వేడుకలను ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా తోయిగూడ పాత తోయిగూడ గ్రామ స్థలంలో భారీ ఎత్తున్న అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిపూర్ మాజీ సర్పంచ్ అడప



పాతతోయిగూడ స్థలంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

తిరుపతి, గడ్డల శంకర్, బడాల ప్రతాప్‌రెడ్డి, బోనగిరి సంటెన్న, ఆవుల మహేందర్, క్యాతం రాఘవులుతో పాటు జైనథ్, బేల మండలంలోని 37 గ్రామాల ప్రజలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



గ్రామంలో ప్రధాన వీధుల గుండా బోనాలతో వెళుతున్న మహిళలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రామరావు పటేల్

ముగిసిన గజ్జలమ్మ ఆలయ వార్షికోత్సవం

● సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు

కుంటాల, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గల గజ్జలమ్మ ఆలయ వార్షికోత్సవం మంగళవారంతో ముగిసింది. ఈనెల 9న ప్రారంభమైన ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. ఆఖరి రోజున నిత్యవిధి, మహాపూర్ణహారతి, కుంభాభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఇటు ఉత్సవాలకు గ్రామస్థులే కాకుండా మండలం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రీతిపాత్రమైన నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా ముథోల్ నియోజవర్గం ఎమ్మెల్యే రామరావు పటేల్ ఉత్సవాల్లో పాల్గొని గజ్జలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గజ్జలమ్మ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గజ్జలమ్మను వేడుకున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన మహిళలు నెత్తిన బోనాలతో బ్యాండు మేళాల మధ్య గ్రామం ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా గజ్జలమ్మ ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శివసత్తుల కోలాటం పలువురిని ఆకట్టుకుంది. గజ్జలమ్మ ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



లోకేశ్వరంలో శ్రమదానం చేస్తున్న స్పెషల్ ఆఫీసర్ రాజనర్సయ్య



పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ..

విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణులు కావాలి

● శ్రమదానంలో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ రాజనర్సయ్య

లోకేశ్వరం, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): లోకేశ్వరం మండల కేంద్రంలో మంగళవారం లోకేశ్వరం స్పెషల్ ఆఫీసర్ రాజనర్సయ్య ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల లోకేశ్వరం, అంగన్‌వాడీ సెంటర్ ప్రదేశాలలో నిర్వహించారు. అక్కడున్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. ఇందులో భాగంగానే లోకేశ్వరం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. ఇప్పటి నుంచి ఒక ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. వెనుకబడి ఉన్న విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు వారిపైన ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అదే కాంపౌండ్‌లో ఉన్నటువంటి అంగన్‌వాడీ సెంటర్‌ను కూడా ఆయన పరిశీలించారు. విద్యార్థులకు, గర్భిణులకు పౌష్టికరమైన ఆహారం అందించాలన్నారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు సమయపాలన పాటించాలన్నారు. విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. ప్రతి నెల వారికి అన్ని రకాల చెకప్‌లు చేయాలన్నారు. ఈయన వెంట లోకేశ్వరం ఎంపీవో సల్మాన్ రాజ్, ఈజీఎస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆయాలు, గ్రామ పంచాయతీ, సెక్రటరీ రాజేశ్వర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సోన్‌లో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారి

రేషన్ డీలర్లు నిబంధనలు పాటించాలి

సోన్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): రేషన్ డీలర్లు అందరూ ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పౌర సరఫరాల అధికారులు ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని పలు రేషన్ దుకాణాల్లో పౌర సరఫరాల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లక్ష్మణచాంద, ఖానాపూర్, సోన్, నిర్మల్ గ్రామీణ మండలాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిర్ణీత సమయాల్లో రేషన్ దుకాణాలను తప్పనిసరిగా తెరిచి ఉంచాలన్నారు. పేదలకు సమయానికి రేషన్ బియ్యాన్ని అందించాలన్నారు. అన్ని రకాల బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

క్రీడలతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలి

● క్రికెట్ టోర్నీని ప్రారంభించిన మాజీ మంత్రి జోగు రామన్న

జైనథ్ రూరల్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి):జిల్లాలోని ఆయా గ్రామాలలో గల క్రీడాకారులు క్రీడలతో రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుఢి జోగు రామన్న అన్నారు. మండలంలోని దీపాయిగూడ గ్రామానికి సంబంధించిన కృషి యూత్ ఆధ్వర్యంలో జోగు ఆశన్న, భోజమ్మల జ్ఞాపకార్థం మండలంలోని మాకోడ గ్రామ క్రీడా ప్రాంగణంలో క్రికెట్ టోర్నమెంట్‌ను నాయకులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందుని చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. క్రీడలతో గ్రామాల మధ్య స్నేహ సంబంధాలు బలపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం.గోవర్ధన్, జైనథ్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జి.వేణుగోపాల్‌యాదవ్, దీపాయిగూడ మాజీ సర్పంచ్ బొల్లిగంగన్న, ఉప సర్పంచ్ లోక కృష్ణరెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

● కులగణన బీసీలకు అన్యాయం చేసేలా ఉంది

ఆదిలాబాద్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన బీసీలకు అన్యాయం చేసేలా ఉందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగు రామన్న మండిపడ్డారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేటప్టిన కులగణన తప్పుల తడకగా ఉందని, కాంగ్రెస్ పుట్టిన నాటి నుంచి నేటి వరకు బీసీలను మోసం చేస్తునే వస్తుందని అన్నారు. 2011 సెన్సెస్ ప్రకారం తెలంగాణలో 3కోట్ల 50లక్షల జనాభా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుల తడక లెక్క చూపెడుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం, 2011 సెన్సెస్ ప్రకారం పదేళ్ల తర్వాత నాలుగు కోట్ల 30 లక్షలకు పైగా జనాభా ఉన్నప్పటికి ఈ నివేదికలను ప్రస్తుత ప్రభుత్వం నమ్మక పోవడం సరికాదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.



మాకోడలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జోగు రామన్న

మందుబాబులకు.. ధరల షాక్!

(5వ పేజీ తరువాయి...)

మహారాష్ట్రలో టుబర్గ్ బీరు రూ.195 ఉండగా.. మన వద్ద పెరిగిన ధరతో రూ276కు చేరింది. ఇలా అన్ని రకాల బీర్ల ధరల్లో భారీ తేడానే కనిపిస్తోంది. సరిహద్దు మండలాలైనా భీంపూర్, తలమడుగు, తాంసి, బోథ్, జైనథ్, బేల, నార్నూర్ మండలాల్లో మాత్రం మద్యం అమ్మకాలపై ధరల పెంపు ప్రభావం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



● వైన్‌షాపులో అమ్మేందుకు సిద్ధంగా ఉన్న బీర్ బాటిళ్లు

చెక్ డ్యామ్‌లో పడి ఒకరి దుర్మరణం



నర్సయ్య(ఫైల్)

భైంసా రూరల్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాటేగాం గ్రామ సమీపంలో ఉన్న చెక్ డ్యామ్‌లో ప్రమాదవశాత్తు పడి ఒకరి మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాలేగాం గ్రామానికి చెందిన పల్లపు నర్సయ్య(45) సాయంత్రం చేపల వేటకు వెళ్తున్నానని కుటుంబికులకు చెప్పి బయలుదేరి చేపలు పట్టే సమయంలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై మాలిక్ తెలిపారు.

ఇసుక అక్రమ నిల్వ కేంద్రాల సీజ్

● పలు ప్రాంతాల్లో తనిఖీ చేసిన ఎస్పీ

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రంలో అక్రమంగా నిల్వ ఉన్న ఇసుక కేంద్రాలపై ఎస్పీ జానకి షర్మిల కొరడా ఝులిపించారు. మంగళవారం పలు నిల్వ కేంద్రాలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించిన, నిల్వ ఉంచిన కఠిన చర్యలుంటాయని ఎస్పీ హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ టీమ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. జిల్లాలో 17 ఇసుక రీచ్‌లు ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం ఉందన్నారు. 35 నిల్వ కేంద్రాలు ఉన్నట్టు తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులు, బ్లూ కోర్ట్, పెట్రోకార్ సిబ్బందికి ఆన్‌లైన్ ద్వారా తగు సూచనలు చేసినట్టు పేర్కొన్నారు. గోదావరి, స్వర్ణ వాగు, సుద్దవాగు పరిసర ప్రాంతాల నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతుఏన్నట్టు తెలిసిందన్నారు. ఇసుక అక్రమ నిల్వలపై సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ ప్రేమ్ కుమార్, సీఐలు ఆన్‌లైన్ సమావేశానికి హాజరయ్యారు.



ఇసుక నిల్వలను తనిఖీ చేసి సీజ్ చేస్తున్న నిర్మల్ ఎస్పీ

కళాకారుల సమ్మేళనంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాంస్కృతిక కళాకారుల సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ కళలు, సాహితీ, సంస్కృతిక, కవులు, కళాకారుల సమ్మేళనంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కళాకారులకు కళా ఉత్సవ అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కళాకారులకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన గత ప్రభుత్వం, ఆ ప్రభుత్వం తోవలోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. ఈ ప్రభుత్వం కళాకారులను ఆదుకోకున్న బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళాకారులను తప్పక ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ కళాకారుల డిమాండ్లను ప్రస్తావించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హరినాయక్, ఒడిసెల అర్జున్, జమాల్, చంద్రకాంత్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు సాగర్ రెడ్డి, పతాని నర్సయ్య, విజయ్, గిల్లి విజయ్‌తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

భూసార పరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యంపై అవగాహన

పెంబి, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): విచక్షణారహితంగా వాడే ఎరువుల వల్ల పంట పొలాలకు మంచి జరగడం కంటే చెడు జరిగే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని మండల వ్యవసాయ అధికారి నవీన్ అన్నారు. మంగళవారం మండలంలోని పసుపుల గ్రామంలో భూసార పరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాయిల్ హెల్త్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారుల సహకారంతో మండల పరిధిలో ప్రతీ ఐదు ఎకరాలకు ఒకటి చొప్పున మట్టి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరిగిందని, సంబంధిత మట్టి నమూనా పరీక్ష ఫలితాలను బట్టి ఏ పంటలో ఏ రకమైన ఎరువులను ఎంత మోతాదులో వాడాల్సి ఉంటుందో గ్రామాల వారీగా మట్టి పరీక్ష ఆధారిత ఎరువుల వినియోగ పట్టికను రూపొందించి తత్సంబంధిత ఎరువుల యాజమాన్యంపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. విచక్షణా రహిత ఎరువుల వినియోగం వల్ల పంట పొలాలు త్వరగా చౌడుబారి పోయే అవకాశం ఎక్కువగా ఉండటంతో పాటు నేల, నీటి కాలుష్యానికి కారణమవుతుందని తెలిపారు. ఇందులో వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ సహదేవ్, పసుపుల, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

అభయారణ్యంలో వన్యప్రాణుల సందడి



లక్ష్మీపూర్ సమీపంలోని అడవుల్లో ఏర్పాటు చేసిన కవ్వాల్ టైగర్ రిజర్వు


సంచరిస్తున్న ఎలుగుబంట్లు

- కవ్వాల్ టైగర్ జోన్‌లో పులులు
- కనువిందు చేస్తున్న పరిసరాలు

ఉట్నూర్, ఫిబ్రవరి11 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని కవ్వాల్ అభయారణ్యం వన్యప్రాణులతో అందంగా కనిపిస్తుంది. వన్యప్రాణుల రక్షణ కోసం ప్రభుత్వం దశాబ్దం కంటే ముందు నుంచి ప్రయత్నాలు ప్రారంభించింది. ఉమ్మడి రాష్ట్రంలోనే కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రోజులలో కవ్వాల్ అభయారణ్యం టైగర్‌జోన్ ఏర్పడింది. ఈ అభయారణ్యంలో పులుల సంరక్షణ కోసం శ్రీకారం చుట్టి అడవుల రక్షణకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆదిలాబాద్ జిల్లా నుంచి ఉట్నూర్ మండలం అడవుల గుండా మంచిర్యాల వైపు వెళ్లే రహదారిలో దట్టమైన అడవులు కనిపిస్తాయి. బస్సులు, కార్లు, జీపులు, ఆటోలలో వెళ్లే ప్రయాణికులు అడవుల అందాలను ఆస్వాదిస్తారు. పక్షుల కిలకిల రాగాలతో పాటు అటు ఇటు చెట్ల మధ్య నుంచి ఉన్న రహదారిపై వాహనాల్లో వెళ్తుంటే ఎంతో అనుభూతిగా ఉంటుంది. ఉమ్మడి జిల్లాలోని కెరమెరి ఘాట్స్, మహబూబ్‌ఘాట్స్ ప్రాంతాలలో కనిపించిన విధంగానే అడవులు ఇక్కడ కనువిందు చేస్తాయి. కవ్వాల్ అభయారణ్యంలోకి పులులు రాక కోసం అటవీ శాఖ వన్యప్రాణి విభాగం అధికారులు శాఖాహార జంతువులను పెంచారు. కవ్వాల్ అభయారణ్యంలో పెద్దపులులు, చిరుత పులులు, దుప్పులు, జింకలు రేచికుక్కలు, హైనాలు, నక్కలు, తోడేళ్లు, అడవి పిల్లులు, అడవి పందులు, ఏలుగుబంట్లు, చుక్కల దుప్పులు, కొండగొర్రెలు, ముంగిసలు, గడ్డి జింకలు, కుందేళ్లు ఉన్నాయి. ఈ రోడ్డు గుండా ప్రయాణించే వారికి అప్పుడప్పుడు జింకల గుంపులుగా కనపిస్తు కను విందు చేస్తాయి.

● పులుల భయం..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ టైగర్‌జోన్‌తో పాటు మరి కొన్ని ప్రాంతాలలో గ్రామీణ ప్రాంతాల ప్రజలను గత కొంత కాలంగా పులులు భయపెడుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని బోథ్, సారంగాపూర్, నిర్మల్, మామడ, పెంబి, ఉట్నూర్, నార్నూర్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, వాంకిడి ప్రాంతాలలో సంచరిస్తున్న పెద్దపులులు ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. కాగజ్‌నగర్ ప్రాంతంలో ఒక మహిళను హతమార్చిన పులి మరొకరిపై దాడిచేసింది. ఇప్పటికే కవ్వాల్ టైగర్‌జోన్‌లో పులులు ఉండగా మరికొన్ని పులులు వలస వస్తున్నట్లు తెలుస్తోంది. అటవీ శాఖ అధికారులు అటవి ప్రాంతంలో పులులకు హాని జరుగ కుండా కెమెరాలు పెట్టి నిఘాను పటిష్ఠం చేశారు.


కవ్వాల్ అడవుల్లో జింకలు


చిరుత పులి

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు ● అరుణ, ఎఫ్‌ఆర్వో బీర్సాయిపేట్



అడవుల్లో స్వేచ్ఛగా బతుకుతున్న వన్యప్రాణులను వేటాడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి. 1972 వన్యప్రాణి చట్టం ప్రకారం 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 లక్షల జరిమానా ఉంటుంది. వన్యప్రాణుల సంరక్షణ కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటాం.


కవ్వాల్ టైగర్‌జోన్ అడవుల నుంచి ప్రయాణిస్తున్న బస్సులు

సూర్యనమస్కారాల పోటీలో ఉట్నూర్ వాసికి వండర్‌బుక్ ఆఫ్ అవార్డు


అవార్డు అందుకుంటున్న కృష్ణ

ఉట్నూర్, ఫిబ్రవరి11 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యాస మహర్షియోగా సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి శత సహస్ర సూర్య నమస్కారాల ప్రదర్శన, సూర్య నమస్కారాల పోటీలలో ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన బి.కృష్ణకు వండర్‌బుక్ ఆఫ్ రికార్డు లభించిందని కరాటే మాస్టర్ బండారి రమేష్ తెలిపారు. సిద్దిపేటలో నిర్వహించిన పోటీలను జిల్లా జాయింట్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ ప్రారంభించారు. ప్రముఖ యోగా గురువుతోట సతీష్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయి ప్రదర్శన పోటీలలో పాల్గొన్న ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూర్ గ్రామ వాసి బండారి కృష్ణ ఏకధాటిగా 926 సెట్ల సూర్య నమస్కారాలు (ఒక సెట్‌కు 12 సూర్య నమస్కారాలు) చేసి గ్రూప్‌వైస్ అధికారికంగా వండర్‌బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకున్నారన్నారు. బండారి కృష్ణని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆయుష్ ఆయుర్వేద వైద్యాధికారి షర్మిల, వైజాగ్ యోగ భారతి ట్రస్టు ఫౌండర్ పైడంనాయుడు, హైదరాబాద్‌బుద్ధ యోగస్టూడియో ఫౌండర్ రమేష్ మాస్టర్ అభినందించారు. రాష్ట్ర యోగసన స్పోర్ట్స్ అసోసియేసన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నందనంకృపాకర్‌యోగ గురించి వివిధ విషయాలు ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో శ్రీసిద్ధివినాయక ప్రాపర్టీ డెవలప్‌మెంట్ ఛైర్మన్ కాసుల మహేందర్‌రెడ్డి, లోహిత్ సాయిహాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ భాస్కర్, జవాన్‌గార్డింగ్ సర్వీస్ సతీష్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు రంగాచారి పాల్గొన్నారని అన్నారు.

నేటి నుంచి సమ్మక్క సారలమ్మ జాతర

భక్తి


ఎడ్‌బిడ్ తండాలో సమ్మక్క, సారలమ్మ ఆలయ ముఖద్వారకం


సారలమ్మ గద్దె

ముథోల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా ముథోల్ మండలం ఎడ్‌బిడ్ తండాగుట్టలో గల సమ్మక్క సారలమ్మ మినీ జాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు దేవాలయ పూజారి జాదవ్ రేణుకమ్మ, దేవాలయ ధర్మకర్త జాదవ్ సతీష్‌లు తెలిపారు. ఈ జాతర బుధవారం నుంచి శుక్రవారం వరకు జరుగనున్నట్లు తెలిపారు. 30 సంవత్సరాల నుంచి ఈ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం కనకవనం గద్దెపైకి తెచ్చుట, సారలమ్మదేవతకు బోనాలు సమర్పించుట, గురువారం శ్రీ సమ్మక్క దేవతకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకోవడం, శుక్రవారం ఓడి బియ్యం, బోనాలు సమర్పించడం, మొక్కుబడులు సమర్పించడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ జాతరకు మన జిల్లా నుంచే కాకుండా నిజామాబాద్, మహారాష్ట్ర నుంచి సైతం భక్తులు తరలివస్తారు. భక్తులకు నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

బాసరలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ప్రత్యేక పూజలు

బాసర, ఫిబ్రవరి, 11 : (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతి అమ్మవారి ఆలయాన్ని మంగళవారం త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి సందర్శించారు. అమ్మవారిని దర్శించుకొని వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉప ఆలయాలను దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలను అందించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. గవర్నర్‌తో పాటు ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పూజల్లో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో పండితులు ఘనస్వాగతం పలికారు. పూజలనంతరం బ్రహ్మీతీర్థ మహోత్సవం అనే ప్రైవేటు ధార్మికసంస్థ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు సతీశ్వర్ రావు ఇంట్లో గవర్నర్ అతిథ్యం స్వీకరించారు. ఒక రోజు ముందుగానే గవర్నర్ బాసర చేరుకొని దేవస్థాన అతిథిగృహంలో బస చేశారు.


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న త్రిపుర గవర్నర్


పిల్లా పాపలతో సంచార జీవనం

ఫొటో న్యూస్


పొలాల్లోనే నివాసం ఇలా..

సంచార శ్రమైక జీవన సౌందర్యం!

బతుకు దెరువు కోసం రాష్ట్రాలు దాటి పిల్లా పాప, ఎద్దులు, ఆవులు, మేకలు, గొర్రెలతో వచ్చే సంచార వలస శ్రామికుల జీవనం కష్టం, సాహసంతో కూడుకున్నది. ఆదిలాబాద్ జిల్లా బోరజ్ సమీప చేలు, చిట్టడవుల్లో ప్రస్తుతం అక్కడే గూడారాలు వేసుకుని ఆవులు, మేకల మందలను మేపుకుంటున్నారు. వీరు వారాలు, నెలల తరబడి చేలలో మందలు మేపితే భూమికి మంచి ఎరువు వస్తుంది. దీంతో రైతులు సంతోషంగా వీరికి తగిన ప్రతిఫలం చెల్లిస్తారు. ఈ సంచార జీవన దృశ్యాలు మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి చిక్కాయి.

(ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్ ఫొటోగ్రాఫర్)


చేలలో మందలను మేపుతున్న దృశ్యం



సంక్షేమ హాస్టళ్లపై కొరవడిన నిఘా

బోథ్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వహాస్టల్‌ల పైన నిఘా కొరవడింది హాస్టల్ విద్యార్థుల సంక్షేమాన్ని చూడవలసిన హాస్టళ్ల వార్డెన్‌లు ఇన్‌చార్జీలుగా ఉండడంతో పర్యవేక్షణ లేక విద్యార్థుల విద్యా బోధనకుంటుపడడంతో పాటు సరైన భోజన వసతులు సైతం అందడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మండలంలోని కౌటాబీ సీ బాలుర వసతి గృహంతో పాటు బోథ్, సోనాల, బజార్‌హత్నూర్ హాస్టల్‌లో వార్డెన్లు ఇన్‌చార్జిలుగా ఉండడంతో సరైన పర్యవేక్షణ లేకుండా పోయింది. దీంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.

● సిబ్బంది గైర్హాజరు

హాస్టల్లో పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేకపోతున్నారు. చుట్టపు చూపుగా వచ్చిపోయే వార్డెన్లు విద్యార్థుల చదువులపై దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని కౌట బీ హాస్టల్లో విద్యార్థులు తరచుగా గైర్హాజరవుతున్నారు. ఈ విషయమై ఉపాధ్యాయులు సంబంధిత హాస్టల్ వార్డెన్ దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయింది.



బోథ్‌లోని ఎస్టీ బాలికల హాస్టల్

● సోనాల హాస్టల్ పరిస్థితీ అంతే

నూతనంగా ఏర్పాటైన సోనాల మండల కేంద్రంలోని ఎస్సీ బాలురవసతి గృహం ఇన్‌చార్జిగా ఉన్న వార్డెన్‌కు అదనపు హాస్టల్ ఉండడం వల్ల ఆయనకు సైతం హాస్టల్ పై సరైన పట్టు దొరకడం లేదని అం టున్నారు. విద్యార్థులు ఇష్టానుసారంగా వ్యవ హరించడంతో వారిని అదుపులో పెట్టేవారు లేకుండా పోయారని గ్రామస్తులు అంటున్నారు. అధికారులు హాస్టల్‌ల పైన అజమాయిషీ ఉండాలంటే వార్డెన్లకు పనిభారం తప్పించాల్సిన అవసరం ఉంది.

● ఎస్టీ బాలికల హాస్టల్లో సమన్వయ లోపం

మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మధ్య సమన్వయ లోపం ఉన్నట్లు తెలుస్తుంది. రాత్రి పూటవిధులు నిర్వహించాల్సిన సిబ్బంది హాస్టల్లో ఉండకపోగా వార్డెన్ అజమాయిషీ లేకుండా పోతుందన్న విమర్శలు వస్తున్నాయి. అంతేగాక ప్రైవేట్ అద్దె భవనంలో చదువుతున్న ఇంటర్ విద్యార్థినులపై అజమాయిషి లేదని అంటున్నారు. ఈ హాస్టల్ పైన జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మండల కేంద్రంలో ప్రజలు పేర్కొంటున్నారు. రాత్రిపూట విధులు నిర్వహించాల్సిన వారు లేకపోవడంతో పాటు ఉపాధ్యాయులు వార్డెన్ మధ్య సమన్వయ లోపం లేదని, ఫలితంగా ఒకరి వీధుల గురించి ఒకరు పట్టించుకోవడంలేదని అంటున్నారు. ఏదేమైనా అధికారులు హాస్టల్‌పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ఇన్‌చార్జీ వార్డెన్‌లతో పర్యవేక్షణ కరువు
- విద్యార్థులకు అందని వసతులు



మురుగు కాలువల్లో చెత్తాచెదారం

అధ్వానంగా మురికికాలువలు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పలు కాలనీల్లో పారిశుధ్యం పడకేసి మురి కి కూపాలుగా మారాయి. మురుగు కాలువ నుంచి తీసిన చెత్తను పంచాయతీ సిబ్బంది రాకపోవడంతో నెల రోజుల తరబడి ఎక్కడి చెత్త అక్కడే కుప్పలుగా పేరుకుపోయింది. ఇక మురికి కాలువల పరిస్థితి మరి అధ్వానంగా ఉంది. మురుగు నీటి కాలువ నిండి నెల రోజులవుతున్నా పట్టించుకోకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. పంచాయతీ సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతు న్నారు. మురుగు కాలువ, చెత్తాచెదారంతో నిండి ప్రవా హం నిలిచిపోయింది. మండల కేంద్రంలోని భీంనగర్ కాలనీలో మురుగు కాలువలు నిండిపోయాయి. దీంతో ఈగలు, దోమలతో రోగాల పాలవుతున్నామని స్థాని కులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి మురుగు కాలువను శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నేరడిగొండ, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గల ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఏవో కృష్ణవేణి ప్రారంభించారు. కందులు పండించిన రైతులు తమ కందులను తేదీల వారీగా తీసుకుని వచ్చి విక్రయించుకోవాలన్నారు. ప్రభుత్వ మద్దతు ధర 7550 ఉందని, ఆధార్, పట్టా పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ వెంట తీసుకుని రావాలని తెలిపారు.

NOTICE TO SHOW CAUSE WHY EXECUTION SHOULD NOT ISSUE (O.XXI.R.16)
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT NIRMAL
E.P.No. 18 of 2022
IN
O.S.No. 39 of 2014

Between:-
Brahmarauthu Narsaiah ...D.Hr/Plaintiff
And
Keerthi Narsaiah (Died) per his L.Rs. ...J.Drs./Defendants
Notice

To
J.D.R-3 Keerthi Vijender, S/o. Narsaiah, aged about 36 years, Occ: Private Employee, R/o. H.No.20-137, 20-138, 20-139, 20-140, Shanthinagar, Khanapur village and Mandal, Dist. Nirmal.
J.D.R-4 Keerthi Pavani, D/o. Keerthi Narsaiah, aged about 32 years, Occ: Student, R/o. H.No. 20-137, 20-138, 20-139, 20-140, Shanthinagar, Khanapur Village and Mandal, Dist. Nirmal.

Whereas the above named D.Hrs. has made an application to this court for execution of Decree in O.S.No.39 of 2014 (on the file this court), for recovery of amount, this is to give you notice that you has to appear before this court on the **28th day of February 2025,** to show cause why execution should not be granted.

Published as per the Orders of the Court dated 5th day of February 2025.

Sd/- **B. SHUBHAKARAN** B.Sc, LLB Advocate
H.No.5-11-95/3, Priyadarshini Nagar, NIRMAL.
Dist. Nirmal - 504 106. Telangana State



నర్సాపూర్ (జి)లో ఓటరు జాబితా ప్రదర్శన

నర్సాపూర్(జి),ఫిబ్రవరి11 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో పుష్పలత, ఎంపీటీసీ ఓటర్ల జాబితా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఒక జడ్పీటీసీ, 7 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు తెలిపారు. మండలంలోని 38 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఉన్న 20,231 ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. మండలంలోని 13 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ల జాబితా ప్రదర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో తిరుపతిరెడ్డి, కార్యదర్శి నవనీత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహేశ్వర్ రెడ్డి

అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది

• బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అధికారం చేపట్టి 14 నెలలు కాగా ఇచ్చిన హామీలు అమలు చేయక అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి మల్క కొమరయ్య, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాటాడుతూ నిరుద్యోగులకు ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. నిరుద్యోగభృతి లేదని, ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ నెరవేర్చలేదన్నారు. ఇచ్చిన హామీలు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఉద్యోగులను మోసం చేస్తోందని, పేస్కేల్, పీఆర్సీ అమలు చేయడం లేదన్నారు. పదవీ విరమణచేసిన ఉద్యోగులను సైతం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ అప్పటి ప్రభుత్వంపై ఆరోపణలు చేసినవి గుర్తుకురావడం లేదా అని అన్నారు. దేశంలో ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధి దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డబుల్‌ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జి అయ్యన్నగారి భూమయ్య, సత్యనారాయణ గౌడ్, సామ రాజేశ్వర్ రెడ్డి, మేడిసెమ్మె రాజు, అయ్యన్నగారి రాజేందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.



పెరగనున్న ప్రాథమిక సహకార సంఘాల సంఖ్య

• జిల్లాలో కొత్త మండలాలకు ప్రాధాన్యం • ఇకపై రైతులకు తీరనున్న కష్టాలు

నిర్మల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కొత్త మండలాల్లో అదనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు చేయబోతున్నారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 20 పీఏసీఎస్‌లను ఏర్పాటు

కొత్త సభ్యత్వాలకు అవకాశం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 77 పీఏసీఎస్‌లు కొనసాగుతుండగా కొత్తగా ఏర్పడబోయే మరో 20 పీఏసీఎస్‌లను కలుపుకొని మొత్తం 97 పీఏసీఎస్‌లు ఏర్పడబోతున్నాయి. దీంతో పీఏసీఎస్‌ల సంఖ్య పెరగబోతున్నందున అందులో కొత్త సభ్యులకు కూడా అవకాశం ఏర్పడబోనుంది. ప్రస్తుతం నిర్మల్ జిల్లాలోని 17పీఏసీఎస్‌లలో 46,928 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. అలాగే కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో మొత్తం 12 పీఏసీఎస్‌లకు 23,788మంది, ఆదిలాబాద్ జిల్లాలో 28సంఘాలకు 59,483 మంది, మంచిర్యాల జిల్లాలో 20 సంఘాలకు గానూ 47,474 మంది రైతులు సభ్యులుగా కొనసాగుతున్నారు. కొత్తగా ఏర్పడబోయే మరో 20 పీఏసీఎస్‌లలో కొత్తగా మరి కొంతమంది రైతులకు సభ్యత్వం లభించబోనుంది.

చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటైన కొత్త మండలాల్లో పీఏసీఎస్‌లను ఏర్పాటు చేయాలన్న నిర్ణయం మేరకు జిల్లా అధికారులు తాజాగా ప్రతిపాదనలను తయారుచేశారు. నిర్మల్ జిల్లాలో 8, ఆదిలాబాద్ జిల్లాలో 6, మంచిర్యాల జిల్లాలో 3, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 3 పీఏసీఎస్‌లను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 77 పీఏసీఎస్‌లు కొనసాగుతున్నాయి. ఈ పీఏసీఎస్‌లలో 1.77లక్షల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. చాలా సంఘాలల్లో రైతులకు సంబంధించిన కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. పీఏసీఎల్‌ల ద్వారా ఎరువులు, విత్తనాల పంపిణీ కూడా ఇక్కడినుంచే కొనసాగుతోంది. ఆర్థికంగా బలోపేతంగా ఉన్న పలు పీఏసీఎస్‌లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం నిర్వహిస్తున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పాటైనప్పటి నుంచి పీఏసీఎస్‌ల విస్తరణ జరగలేదు. అలాగే ఇటీవల కొత్త మండలాలు కూడా పెద్ద సంఖ్యలో ఏర్పాటయ్యాయి. దీని కారణంగా ప్రస్తుతం ఉన్న పీఏసీఎస్‌ల పరిధి పెరగకపోవడంతో కొత్త మండలాల రైతులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కొత్త మండలాలకు కూడా సేవలు వర్తించే విధంగా పీఏసీఎస్‌లను ఏర్పాటు చేసుకునేందుకు ప్రతిపాదనలు కోరింది. దీంతో జిల్లా సహకార శాఖ అధికారులు 20 పీఏసీఎస్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించారు.

తీరనున్న రైతుల సమస్యలు

కొత్త పీఏసీఎస్‌ల ఏర్పాటుతో రైతులకు సమస్యలు తీరనున్నాయి. ఆర్థిక పరమైన అవసరాలతోపాటు ఎరువులు, విత్తనాల కోసం కూడా రైతులు దూరప్రాంతంలో ఉన్న పీఏసీఎస్‌లకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో దూరభారమే కాకుండా ఆర్థికభారం కూడా రైతుల నెత్తిన పడుతోంది. ప్రభుత్వం మండలాలను విభజించడం, కొత్తగ్రామపంచాయతీలను ఏర్పాటు చేసినా అదనంగా పీఏసీఎస్‌లను మాత్రం ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదు. దీని కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయమై గత పదేళ్ల నుంచి రైతులు, రైతు సంఘాలు ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు విన్నవించారు. అయితే అప్పటి ప్రభుత్వం రైతుల విన్నపాలను పక్కన పెట్టి కొత్త సహకార సంఘాల ఏర్పాటుకు విముఖతచూపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త పీఏసీఎస్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించి దానికి అనుగుణంగా రైతులను నుంచి స్వీకరించింది. ఈ ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే జిల్లావ్యాప్తంగా కొత్త ప్రాథమిక సహకార సంఘాల ఏర్పాటు కానున్నాయి.

కొత్తగా ఏర్పాటు కాబోతున్న పీఏసీఎస్‌లు ఇవే..

అధికారులు మొత్తం 20 పీఏసీఎస్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించి సర్కారుకు నివేదించారు. జిల్లాలో ముథోల్, దస్తూరాబాద్, పెంబి, నర్సాపూర్, బెల్‌తరోడా, మలేగాం, సోన్, పొన్కల్‌లో కొత్తగా పీఏసీఎస్‌లు ఏర్పాటు కానున్నాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లాలో బోరజ్, సాత్నాల, సోనాల, గాదిగూడ, భీంపూర్, సిరికొండ్ (యూ)లలోనూ, ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానేపెల్లి, లింగాపూర్, పెంచికల్‌పేట్‌లోనూ, మంచిర్యాల జిల్లాలోని భీమారం, కన్నెపెల్లి, నస్పూర్‌లలో కొత్తగా పీఏసీఎస్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు రూపొందాయి.



గోదావరి నదిలో తెప్పోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

కడెంలో వైభవంగా తెప్పోత్సవం

కడెం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దిల్దార్‌నగర్, ఎలగడప, సారంగాపూర్ సమీపంలో శ్రీఅక్కకొండ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 8 నుండి ఘనంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి స్వామివారికి సమీప గోదావరి నదిలో తెప్పోత్సవం, పార్వేట ఉత్సవం అలాగే నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వంశీ కృష్ణమాచార్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే విజయం సొంతం

ముథోల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పట్టుదలతో చదివితే విజయం మన సొంతం అవుతుందని మోహన్‌రావు ప్రజాట్రస్ట్ చైర్మన్ మోహన్ రావుపటేల్ అన్నారు. ముథోల్ మండలంలోని ఎడ్‌బిడ్, చించాల, మచ్కల్ గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం మోహన్ రావు పటేల్ ప్రజా ట్రస్ట్ తరుపున ఆయన పరీక్షప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నరసింహచారి, ఉపాధ్యాయులు రాజశేఖర చారి, రామాగౌడ్, ప్రకాష్, నరేష్, రాము, సాయగౌడ్, మోహినుద్దీన్, ట్రస్ట్ టీం సభ్యులు ఉన్నారు.

పెద్ద బెల్లాల్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కడెం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద్ద బెల్లాల్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి సోదాని వెంకట రమణ యాదవ్ ముఖ్య అతిథిగా వచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో రాజేందర్, రాజేష్, హిమాయత్ అలీ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేసిన సాయన్న

నిర్మల్ రూరల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నిర్మల్ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు యాటకారి సాయన్న ముదిరాజ్ కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలపై ఉపాధ్యాయుడిగా, బీసీ బహుజన బిడ్డగా, ఉద్యమకారుడిగా పోరాడుతాయని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

• జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశానికి హాజరైన అధికారులు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధులు, నిబంధనలు తదితర అంశాలపై ఎన్నికల అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్లు ఎన్. రవి, లింబాద్రి ఎన్నికల ముందు, ఎన్నికల పోలింగ్, ఎన్నికల తర్వాత నిర్వహించాల్సిన విధులపై అధికారులకు శిక్షణఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 31 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రూట్, జోనల్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్, మరుగుదొడ్లు, విద్యుత్, తదితర వసతులను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల రోజు ముందు, ఉదయం పది గంటలకు ఎన్నికల విధులు నిర్వహించు అధికారులు నిర్ణీత ప్రదేశానికి చేరుకొని తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని సరిచేసుకోవాలన్నారు. పేపర్ సామగ్రిలో ముద్రణ లోపం, చిరిగిపోయినట్లు ఉన్న వాటిని తిరిగి వెనక్కి ఇచ్చి, వేరే సామాగ్రిని తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాల పోస్టర్లు, ఓటర్లకు అవగాహన కల్పించేలా పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక దానిని ఓటర్లు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమ చేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు సంబంధించి 18 సంవత్సరాలు నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయాలన్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, నిర్మల్, భైంసాల ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌కార్డు ఉన్నవారందరికీ ఉపాధి కల్పించాలి

తానూర్ , ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : ఉపాధిహామీ జాబుకార్డు ఉన్న ప్రతీఒక్కరికి పనికల్పించాలని డీఆర్‌డీవో విజయలక్ష్మీ అన్నారు. మండలకేంద్రం తానూర్ ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉపాధిహామీసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. నర్సరీల్లో పెంచే మొక్కలకు ప్రతి రోజు నీటిని పట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్యం పనులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నసీరుద్దిన్, ఏపీవో గంగాధర్, ఉపాధిహామి సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన

సోన్, ఫిబ్రవరి11 (ఆంధ్రజ్యోతి): సోన్ మండల కేంద్రంలో వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి జి. వినోద్ కుమార్ మంగళవారం పరిశీలించారు. వరి పంటలో కాండం తొలుచు పురు గు ఉధృతిని గమనించారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. దీని నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 75 శాతం ఎస్‌పీ 250 గ్రాములు ఒక ఎకరానికి పిచికారీ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో అనేక అనర్థాలు

భైంసా, ఫిబ్రవరి11 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల వినియోగంతో ఆరోగ్య పరంగా అనేక అనర్థాలు చోటుచేసుకుంటాయని భైంసా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా.దామోదర్‌రెడ్డి, ఆరోగ్య భారతి జిల్లా సంయోజక్ డా.రామకృష్ణగౌడ్, ఎంసీటీ చైర్మన్ డా.నగేష్ పేర్కొన్నారు. మంగళవారం భైంసాలోని శ్రీ లక్ష్మీనర్సింహ కల్యాణ మండపంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలన, ఆత్మహత్యలను అరికడుదాం అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సు పాల్గొని మాట్లాడారు. మత్తుపదార్థాలు, చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో అనారోగ్యం బారిన పడాల్సి వస్తుందన్నారు. తద్వారా సామాజిక, మానసిక, శారీరక సమస్యల బారినపడి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ప్రతీ విద్యార్థి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను ప్రజలకు వివరిస్తూ చైతన్యం కలిగించాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన, ఆత్మహత్యలను అరికడుదాం అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించి వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఇందులో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ సాప పండరి, వ్యక్తిత్వ వికాస నిపుణుడు వాడేకర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆరోగ్య భారతి జిల్లా సంయోజక్



ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్‌ను వినతి పత్రం అందజేస్తున్న ఎంపీ

టోల్ ప్లాజాలోని పాత ఉద్యోగులను తొలగించొద్దు

• ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్‌కు ఎంపీ నగేష్ వినతి

సోన్, ఫిబ్రవరి11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గంజాల్ టోల్ ప్లాజా ఉద్యోగస్తులు ఎంపీ గోడం నగేష్ కలిసి తమ సమస్యను విన్నవించారు. దీనికి స్పందించిన ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్ ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్ సంతోష్ కుమార్‌ను ఢిల్లీలో మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గల గంజాల్ టోల్ ప్లాజాలో పని చేస్తున్న ఉద్యోగస్తులను ఎవరిపీ నూతనంగా టోల్ ప్లాజా వసూలు చేయుటకు నియమించుకోవద్దని, టెండర్ దక్కించుకున్న కంపెనీలు పాత వారిని తొలగించవద్దని విన్నవించారు. దీంతోవారు సానుకూలంగా స్పందించారు. ఆయన వెంట మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, తదితరులు ఉన్నారు.

జీవామృత ఎరువులనే వాడాలి : ఎంపీడీవో



సెగ్రిగేషన్ షెడ్డును పరిశీలిస్తున్న ఎంపీడీవో

నర్సాపూర్(జి), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): నర్సరీల్లో మొక్కలను సంరక్షించేందుకు రసాయనిక ఎరువులు కాకుండా జీవామృత ఎరువులు వాడాలని ఎంపీడీవో పుష్పలత అన్నారు. మంగళవారం రాంపూర్ గ్రామంలో జీవామృత ఎరువుల తయారీని పరిశీలించారు. పూర్తిగా ప్రకృతి సిద్ధంగా తయారయ్యే జీవామృతం క్రిమిసంహారిణిగా బాగా పని చేస్తోందని అన్నారు. ముఖ్యంగా ఆకుకూరలు, కూరగాయల పంటలపై పిచికారీ చేస్తే దిగుబడి పెరుగుతుందన్నారు. అవి తిన్నవారికి ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ రావని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవనీత్ పాల్గొన్నారు.

షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

సోన్, ఫిబ్రవరి11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కడ్తాల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. షీటీం కానిస్టేబుల్స్ రాధిక మాట్లాడుతూ భరోసా సెంటర్ కల్పించే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. మహిళలు ఎవరైనా ఈవ్ టీజింగ్‌కు గురైతే షీటీంను సంప్రదించాలని లేదా డయల్ 100కు ఫోన్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో షీ టీం రజిత, ఏఎస్‌ఎం స్వప్న, సుమలత, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం